క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు



మజ్జిగ పంపిణీ చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

ఎల్.ఎన్.పేట: మండల కేంద్రంలోని మజ్జి గౌరమ్మ గుడి ప్రాంగణం వద్ద ప్రయాణికులు, మండల కేంద్రానికి వచ్చే వారి కోసం మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశామని ఎంపీడీఓ గిరిబాల అన్నారు. తొలి మజ్జిగ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జయమోహన్ పాడి, మహమ్మద్ ముజీబ్, విష్ణుమూర్తి, కామేశ్వరావు, మండల సర్వేయర్లు పృథ్వీ, తిరుమల, వీఆర్వో రామప్పడు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సారవకోట: మండలంలోని కిన్నెరవాడలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో మంగళవారం చైత్ర మాస శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో గోమాత పూజ, హోమం నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించినట్లు అర్చకులు కొరపాక సిద్ధయ్య స్వామి తెలిపారు.

ప్రజా గళంలో కలమట ఫొటో

పాతపట్నం: పాతపట్నంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ప్రజాగళం రోడ్‌షో కార్యక్రమంలో బాబు సూపర్ సిక్స్, ప్రజాగళం పేరుతో బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఆ బ్యానర్‌పై మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ ఫొటో ఉండడంతో రోడ్ షోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలు చర్చికున్నారు. కలమటకు ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదు కానీ.. ఫొటోను చంద్రబాబు, టీడీపీ నాయకులు వాడుకుంటున్నారని గుసగుసలాడుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మెళియాపుట్టి: పెద్దమడి గురుకుల కళాశాలలో చేరేందుకు 2023–24 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు (బాలురు) చక్కటి అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కళాశాలలో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో ఎంపీసీ 40 సీట్లు, బైపీసీ 40 సీట్లు, సీఈసీ 40 సీట్లు అందుబాటులో ఉన్నాయని, వీటికి గిరిజన, గిరిజనేతర విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ నెల 24 నుంచి మే 15వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. పూర్తి వివరాలకు ఫోన్ నంబర్ 73822 44571ను సంప్రదించాలని కోరారు.

జాడలేని వైద్య సిబ్బంది

ఆమదాలవలస రూరల్: అక్కులపేటలో గల పీహెచ్‌సీ వైద్య సిబ్బంది విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం వల్ల రోగులు పలు ఇబ్బందులకు గురవుతున్నారని మాజీ ఎంపీటీసీ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గురుగుబెల్లి ప్రభాకరరావు మంగళవారం తెలియజేశారు. గ్రామంలో జ్వరాలు, వడదెబ్బ కారణంగా అనారోగ్యానికి గురవుతున్నా సంబంధిత వైద్య సిబ్బంది పట్టించుకోపోవడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వస్తుందన్నారు. గ్రామంలోనే పీహెచ్‌సీ ఉన్నా.. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ఆస్పత్రికి వెళ్లే రోగులను పట్టించుకోపోవడంతో వైద్య సిబ్బంది తీరుపై ఇటీవల జిల్లా వైద్యశాఖాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వేసవి దృష్ట్యా ప్రజలకు వైద్య సేవలు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

నవధాన్యాల సాగుతో నేల సారవంతం

సారవకోట: నవధాన్యాల సాగు చేయడం వల్ల నేలకు పోషకాలు సమృద్ధిగా అందుతాయని సేంద్రియ వ్యవసాయ మాస్టర్ ట్రైనీ రమణ అన్నారు. మండలంలోని చీడిపూడి రైతు భరోసా కేంద్రంలో నవధాన్యాల సాగుపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలకరి వర్షాలు ప్రారంభమైనప్పుడు నవ ధాన్యాలను సాగు చేసుకోవాలని, 45 రోజుల్లో పంటను కోసి నీటిలో పూర్తిగా మురగనివ్వాలన్నారు. దీంతో నేలలో పోషకాలు పెరిగి వరి పంటకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. యూనిట్ ఇన్‌చార్జి మోహనరావు, ఐసీఆర్పీలు ప్రకాశ్, జి.లక్ష్మి, టి.లక్ష్మి ఉన్నారు.

వడదెబ్బపై అప్రమత్తం

మెళియాపుట్టి: వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని మెళియాపుట్టి, చాపర పీహెచ్‌సీల వైద్యులు గ్రీష్మ, హేమంత లక్ష్మి, పావని అన్నారు. చాపర, మెళియాపుట్టి గ్రామాల ప్రజలకు వడదెబ్బ, వేసవి జాగ్రత్తలపై మంగళవారం అవగాహన కల్పించారు. కొబ్బరినీళ్లు, గ్లూకోజ్, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. పలువురు ఆరోగ్యశాఖ సిబ్బంది ఉన్నారు.

జలుమూరు: వేసవిలో వడదెబ్బపై అవగాహన ఉండాలని జలుమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ యు.చిన్నరాజులు అన్నారు. తిలారు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికులకు, పలు గ్రామాల్లో ఉపాధి వేతనదారులకు వడదెబ్బపై అవగాహన కల్పించారు.

సంక్షేమ రథ సారథి సీఎం జగన్

- స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన



పాతపట్నం: కొదూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



సరుబుజ్జిలి: బప్పడాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస: 15వ వార్డులో ప్రచారం చేస్తున్న తమ్మినేని సీతారాం

సంక్షేమ రథసారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయానికి అందరూ అండగా నిలవాలని శాసన సభ స్పీకర్, ఆమదాలవలస వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం కోరారు. సరుబుజ్జిలి మండలంలోని బప్పడాం, అమృతలింగా నగరం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పేడాడ చిరంజీవరావు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు, శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థిగా పేరాడ తిలక్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు మోనింగి వారివీధి, పాతినవారి వీధి సమీప ప్రాంతాల్లో స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. పాతపట్నం మండలంలోని కొదూరులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతి ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఈ ఐదేళ్ల పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను వివరించారు. నరసన్నపేటలోని శ్రీరామనగర్, మారితీనగర్‌లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ తరపున ఆయన కోడళ్లు ధర్మాన శ్రావణి, ధర్మాన గ్రీష్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి కృష్ణదాస్‌ను, ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. హిరమండలం మండలంలోని సుభలయ, నవగూడలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి తనయుడు ఓంశ్రీకృష్ణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డి శాంతిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



నరసన్నపేట: శ్రీరాంనగర్‌లో ప్రచారం చేస్తున్న ధర్మాన శ్రావణి, గ్రీష్మ



హిరమండలం: నవగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి ఓంశ్రీకృష్ణ



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో స్పీకర్ తమ్మినేని సీతారాం

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక



సారవకోట: గోపాలపురంలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: మండలంలోని గోపాలపురం, సవరబొంతు గ్రామాలకు చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. చిన్నకిట్టాలపాడు మాజీ సర్పంచ్ మదనాపురం కర్రెన్న, గోపాలపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు తర్ర ధర్మారావు, పాగోటి చిన్నబాబుతోపాటు 15 కుటుంబాలవారు పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కృష్ణదాస్ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, సర్పంచ్ బాడాన కృష్ణారావు మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు, పార్టీ నాయకులు పారశెల్లి తేజేశ్వరరావు, రావాడ శ్రీనివాసరావు, పాగోటి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బప్పడాం, తెలికిపెంట గ్రామాల్లో..

సరుబుజ్జిలి: మండలంలోని బప్పడాం పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పేడాడ చిరంజీవరావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

బప్పడాం మాజీ సర్పంచ్ దానేటి కనవయ్య మరో 10 కుటుంబాలవారు, తెలికిపెంట గ్రామం నుంచి ఎండ కృష్ణారావు, పలు కుటుంబాలవారు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరందరికి వైఎస్సార్‌సీపీ ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, స్పీకర్ తమ్మినేని సీతారాం పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. టీడీపీ విధానాలు నచ్చక వైఎస్సార్‌సీపీలోకి వచ్చామని, పార్టీ విజయానికి తమవంతు కృషి చేస్తామన్నారు. మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, పార్టీ కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, వైస్ ఎంపీపీ జి.వి.శివానందమూర్తి పాల్గొన్నారు.

పసలేదు..

- చంద్రబాబు సభకు స్పందన కరువు
- మద్యం, డబ్బులిచ్చి తరలించినా.. వెనుదిరిగిన ప్రజలు



చంద్రబాబు ప్రసంగిస్తుండగా వెనుదిరిగిన ప్రజలు



మద్యం కొనుగోలు చేస్తున్న టీడీపీ కార్యకర్తలు

ఆమదాలవలస/సరుబుజ్జిలి: ఆమదాలవలస ప్రజాగళం సభలో మాజీ సీఎం చంద్రబాబు మంగళవారం చేసిన ప్రసంగం ఆద్యంతం చప్పగా సాగింది. అమలుకాని హామీలు ఇవ్వడం పట్ల ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు. నియోజకవర్గంలోని సరుబుజ్జిలి, ఆమదాలవలస, బూర్జ, పొందూరు మండలాల నుంచి డబ్బు, మద్యం ఎరచూపి చాలా వరకు జనాలను తరలించారు. కొంతమందికి సక్రమంగా అందకపోవడంతో ఉసూరుమన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలోని వంశధార, నాగావళి నదుల అనుసంధానం పనులు పూర్తిచేస్తామని, పురుషోత్తపురం వద్ద వంశధార నదిపై బ్రిడ్జి నిర్మాణం, ఆమదాలవలసకు ఇంజినీరింగ్ కాలేజీ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు సర్వీస్ సెంటర్ మంజూరు చేస్తానని అలవికాని హామీలు గుప్పించారు. ప్రసంగంలో చెప్పిందే చెప్పడం వల్ల ప్రజలు విసిగిపోయి మధ్యలోనే వెళ్లిపోయారు. చంద్రబాబు గతంలో కూడా అమలుకాని హామీలు గుప్పించి మోసగించారని, మరలా మోసపోవడానికి ప్రజలు సిద్ధంగా లేరని పలువురు సమావేశం సమీపంలో చర్చించుకున్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

హిరమండలం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కొత్తూరు సీఐ వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని సుభలయ గ్రామంలో మంగళవారం ప్రజలతో సమావేశం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కుని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. హిరమండలం ఎస్సై జి.నారాయణస్వామి ఉన్నారు.

విద్యార్థులకు అభినందన



ఎల్.ఎన్.పేట: కరణం రాహుల్ (588)ను అభినందిస్తున్న డీఈఓ వెంకటేశ్వరావు



ఆమదాలవలస: విద్యార్థులను అభినందిస్తున్న భవిత స్కూల్ డైరెక్టర్ ఎస్.సునీత



హిరమండలం: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ రాంబాబు

ఎల్.ఎన్.పేట: విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని డీఈఓ కె వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఈఓ పి.విలియం ఆకాంక్షించారు. లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన కరణం రాహుల్ పదిలో 588 మార్కులు సాధించినందుకు పాఠశాల హెచ్ఎం ఎడ్ల సింహాచలం ఆధ్వర్యంలో మంగళవారం అభినందించారు. రామరాజు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పారశెల్లి రామరాజు, హిరమండలం, సారవకోట ఎంఈఓలు రాంబాంబు, రమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వావిలపల్లిపేట మోడల్ స్కూల్లో..


పొందూరు: పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓలు పి.వి.రామరాజు, పి.రాజారావు అభినందించారు. వావిలపల్లిపేట మోడల్ స్కూల్‌కు చెందిన ఆనెం పవిత్ర 590 మార్కులు సాధించడంతో ఇంటికి వెళ్లి అభినందించారు. కింతలి పాఠశాలకు చెందిన కూన నాగవరలక్ష్మి 590 మార్కులు సాధించింది. స్కూల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో అభినందించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హిరమండలంలో..

హిరమండలం: హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మంగళవారం హెచ్ఎం టి.కేశవరావు ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఉత్తమ మార్కులు సాధించిన జి.ఉదయ్‌కిరణ్ (884), బి.మణి (883), వారి తల్లిదండ్రులకు ఎంఈఓ కె.రాంబాబు సత్కారించారు. హెచ్ఎం, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

భవితలో..

ఆమదాలవలస: పట్టణంలోని భవిత పాఠశాల విద్యార్థులు పది ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. యు.నిహారిక 571 , కె.మోహిత 570, కె.కావ్యశ్రీ 564, సి.హెచ్.అజయ్‌కుమార్ 561, పి.అఖిల్ 558 మార్కులతో సత్తాచాటారు. వీరిని పాఠశాల డైరెక్టర్ ఎస్.సునీత, కరస్పాండెంట్ ఎస్.మురళీధరరావు, హెచ్ఎం వెంకటేశ్వరరావు అభినందించారు.



పొందూరు: కూన నాగవరలక్ష్మిని అభినందిస్తున్న ఎంఈఓలు



పొందూరు: ఆనెం పవిత్రకు స్వీట్ తినిపించి అభినందిస్తున్న ఎంఈఓలు

చంద్రబాబు మతిభ్రమించింది

- పాతపట్నం అభివృద్ధి కనిపించలేదా బాబూ?
- ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఎల్.ఎన్.పేట: మాజీ సీఎం చంద్రబాబుకు మతిభ్రమించిందని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. పాతపట్నంలో ప్రజా గళం పేరుతో చంద్రబాబు నిర్వహించిన బహిరంగ సభకు జనాలు రాలేదని, దీంతో ఏం మాట్లాడారో తెలియటం లేదన్నారు. తలసరి ఆదాయంలో అత్యంత వెనకబడిన పాతపట్నం నియోజకవర్గంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తుచేశారు. రూ.265 కోట్లతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీరు అందించే ప్రాజక్టు పనులు, రూ.176 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, మహేంద్రత నయ నదిపై రొమదల వద్ద రూ.9 కోట్లతో వంతెన నిర్మించారన్నారు. నాడు–నేడుతో పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులు ఎంతగానో అభివృద్ధి చెందాయని, ఇవి చంద్రబాబుకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. వంశధార నిర్వాసితులకు ఇచ్చిన ప్యాకేజీని కొల్లగొట్టేందుకు అప్పటి ఎమ్మెల్యేను భయపెట్టి పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన చంద్రబాబుకు సీఎం జగన్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించే జగనన్నకు లభిస్తున్న మద్దతును చూసి ఓర్వలేక చంద్రబాబు ఇలా మాట్లాడుతున్నారన్నారు. పిల్లను ఇచ్చిన మామకు వెన్నుపోటు పొడిచి, ప్రజలంతా దేవుడుగా కొలిచే ఎన్టీఆర్ పైన చెప్పులు వేయించిన చంద్రబాబే నిజమైన సైకో అన్నారు. సైకో రాజకీయాలు, సైకో పనులు చేసిన చంద్రబాబు రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెపుతారన్నారు.

బస్సు యాత్ర విజయవంతం చేయాలి

ఆమదాలవలస: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ఆమదాలవలస మండలం కొత్త రోడ్డు జంక్షన్ వద్ద బుధవారం ఉదయం 9.30 గంటలకు చేరుకుని స్వల్ప విరామం ఉంటుందని ఆమదాలవలస ఎమ్మెల్యే అభ్యర్థి తమ్మినేని సీతారాం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బస్సు యాత్రలో ఆమదాలవలస నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అన్నివర్గాల ప్రలజు పెద్దెత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

ధర్మాన కృష్ణదాస్ నామినేషన్‌కు తరలిరావాలి



మాట్లాడుతున్న ఎంపీపీ ఆరంగి మురళి

నరసన్నపేట: నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా ధర్మాన కృష్ణదాస్ ఈ నెల 25న నామినేషన్ వేయనున్నారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, పోలాకి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ముద్దాడ బైరాగినాయుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు చింతు రామారావు పిలుపునిచ్చారు. నరసన్నపేటలోని పార్టీ కార్యాలయం వద్ద వీరు మాట్లాడారు. నియోజకవర్గం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలన్నారు. 25వ తేదీ ఉదయం 9 గంటల కల్లా పైడితల్లి గుడి వద్దకు చేరుకోవాలన్నారు. ఇక్కడ నుంచి పల్లిపేట కూడలి వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజాపు అప్పన్న, బగ్గ రమణయ్య, బొబ్బాది ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం సభకు తరలిరావాలి



పాతపట్నం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి



నరసన్నపేట: ఉర్లాంలో సీఎం జగన్ సభకు రావాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పాతపట్నం: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి టెక్కలిలో బుధవారం నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సు యాత్రకు పాతపట్నం, మెళియాపుట్టి, హిరమండలం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సీఎం సభను విజయంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ అధ్యక్షులు ఎం .శ్యామ్‌సుందరావు, చింతాడ సూర్యానారాయణ, పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్, రామకృష్ణ, ప్రసాద్, యోగి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసన్నపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరిట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న బస్సు యాత్ర టెక్కలిలో ముగియనుందని, ఈ సందర్భంగా నిర్వహిస్తున్న సభకు ప్రజలు తరలిరావాలని కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఉర్లాం, సత్యవరం, నరసన్నపేట, నడగాం, కామేశ్వరిపేట, కంబకాయ, గోపాలపెంట, బొరిగివలస ల్లో ఓటర్లను కలిశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి సీఎం సభకు, రోడ్‌షోకు హాజరుకావాలని కోరారు. పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని కోరారు. మడపాం వద్ద స్వాగతం పలికి బస్సు యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

విజయవంతం చేయండి

జలుమూరు: ఎన్నికల ప్రచారంలో భాగంగా నరసన్నపేటలో రోడ్ షో, టెక్కలిలో 24న జరగనున్న సీఎం సిద్ధం సభ, 25న నరసన్నపేటలో ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నామినేషన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీపీ వాన గోపి కోరారు. చల్లవానిపేటలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జలుమూరు మండలం నుంచి ప్రతి పంచాయతీతోపాటు పరిధిలో గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు.

కృష్ణదాస్‌పై కేసుల్లేవ్..

- ధర్మాన కృష్ణదాస్ పేరిట నామినేషన్
- ఆస్తుల విలువ రూ.9.56 కోట్లు



నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న ధర్మాన కృష్ణచైతన్య, గ్రీష్మ

నరసన్నపేట: నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ కుటుంబంపై ఎటువంటి నేర చరిత్రలేదు. ఎమ్మెల్యేతోపాటు భార్య, కుమారులపైనా ఎటువంటి కేసులు నమోదు కాలేదు. ఈ మేరకు నరసన్నపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ పేరిట ఇచ్చిన అఫిడవిట్‌లో పొందుపరిచారు. ఈ నెల 21న ఆన్‌లైన్‌లో కృష్ణదాస్ నామినేషన్ వేసిన విషయం విధితమే. అలాగే సోమవారం ధర్మాన శ్రావణి, మంగళవారం ధర్మాన గ్రీష్మ, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్యలు వేర్వేరుగా కృష్ణదాస్ పేరున నామినేషన్ పత్రాలు (అదనపు సెట్లు) ఆర్వోకి ఇచ్చారు. 1980లో కృష్ణదాస్ విశాఖ బుల్లయ్య కళాశాలలో బీకాం చదువుకున్నట్లు అఫడవిట్‌లో పేర్కొన్నారు. వ్యవసాయ కుటుంబం. దంపతుల పేరున ఉన్న రూ.9.56 కోట్ల విలువైన స్థిర, చర ఆస్తుల వివరాలను కూడా పొందుపరిచారు.